ముగ్గురు సీనియర్ ఐపిఎస్‌లకు పదోన్నతి

అమరావతి,ఆంధ్రప్రభ: రాష్ట్రంలో ముగ్గురు సీనియర్ ఐపిఎస్ అధికారులకు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ముగ్గు రిలో ఇద్దరు ప్రభుత్వంలోనూ, మరొకరు గవర్నర్ వద్ద కీలక స్థానాల్లో ఉన్న సీనియర్ ఐపిఎస్ అధికారులే కావడం విశేషం. ఈ ముగ్గురికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొందినవారిలో అనిల్ కుమార్ సింఘాల్, ఎంటీ కృష్ణబాబు, గోపాలకృష్ణ ద్వివేదీ వున్నారు. వీరికి ఫిక్స్‌డ్ పే స్కేల్ రూ.2.25 లక్షలుగా నిర్ణయించారు. అలాగే వీరు ప్రస్తుతం ఉన్న పదవుల్లోనే కొనసాగిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ ముగ్గురు ఐపిఎస్ అధికారులూ వైకాపా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత కీలక స్థానాలు పొందారు. ఒకరు సచివాలయ వ్యవస్థ రూపకల్పనలో కీలకంగా ఉంటే మరొకరు వైద్యారోగ్య, రవాణా శాఖల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. మరొకరు అంతకు ముందు టీటీడీలో కీలక స్థానంలో ఉంటూ గవర్నర్ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ ముగ్గురికి వారి సీనియార్టీల ఆధా రంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా నియమించారు.

ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పదోన్నతులు పొందిన అనిల్ కుమార్ సింఘాల్ గవర్నర్ కార్యదర్శి హోదాలోనే కొనసాగబోతున్నారు. అలాగే ఎంటీ కృష్ణబాబు. ప్రస్తుతం నిర్వహిస్తున్నవైద్యారోగ్యశాఖ ముఖ్యకార్యదర్శిగానే కొనసాగుతారు. అదే విధంగా గోపాలకృష్ణ ద్వివేది వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శితో పాటు ఆర్బీకేల కమిషనర్‌గానూ కొనసాగనున్నారు.

ఆర్బీఐ రూ.3,500 కోట్ల రుణం

అమరావతి,ఆంధ్రప్రభ: రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రిజర్వ్ బ్యాంక్ వద్ద సెక్యూరిటీ బాండ్ల వేలంలో పాల్గొంది. సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా రూ. 3500 కోట్ల రుణం తీసుకుంది. ఇందులో వెయ్యి కోట్ల రూపాయలు 6 సంవత్సరాలకు 7.34 శాతం, మరో వెయ్యి కోట్లు 20 సంవత్సరాలకు 7.37 శాతం వడ్డీతో అప్పు తీసుకుంది. అలాగే 500 కోట్లు 8 సంవత్సరాలకు 7.40 శాతం , మరో 500 కోట్లు 10 సంవత్సరాలకు 7.39 శాతం, ఇంకో 500 కోట్లు 15 సంవత్సరాలకు 7.38 శాతం వడ్డీతో ప్రభుత్వం అప్పు పొందింది. మంగళవారం సాయంత్రానికి ఖజానాలో మొత్తం డబ్బు జమకానుంది. అయితే ఇందులో రిజర్వ్ బ్యాంక్ ఓడీని 1500 కోట్లు మినహాయించే అవకాశం ఉంది. మిగతా డబ్బుతో ఉద్యోగులకు వేతనాలు, పెన్షనర్లకు పెన్షన్‌లు వస్తాయని ఆశిస్తున్నారు. కాగా తాజాగా తీసుకున్న అప్పుతో గడిచిన 40 రోజుల్లో రూ. 9500 కోట్ల మేర ప్రభుత్వం అప్పు చేసినట్లయింది.

అదనపు భారం తగదు

• సీఎస్ జవహర్‌రెడ్డికి నారా లోకేష్ లేఖ

అమరావతి,ఆంధ్రప్రభ: హజ్ యాత్రికులపై అదనపు భారం తగదని , పొరుగు రాష్ట్రమైన తెలంగాణ తో పోల్చితే భారీ వ్యత్యాసం ఉందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నార లోకేష్ పేర్కొన్నారు.ఈ మేరకు ఆయన మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు.హైదరాబాద్ నుంచి హజ్ కు వెళ్లే యాత్రికులతో పోల్చితే విజయవాడ నుంచి వెళ్లే ఒక్కొక్కరిపై రూ.83,000 అదనపు భారం పడుతోందని తెలిపారు.టిడిపి ప్రభుత్వ హయాంలో హజ్ యాత్రకు రూ.2,40,000 వెళ్లే ఏర్పాటు చేశామని, అయితే వైసిపి అధికారంలోకి వచ్చాక ఆ మొత్తం రూ. 3,88,580 చేసిందన్నారు.పొరుగున ఉన్న హైదరాబాద్ నుంచి హజ్ యాత్రకు వెళ్ళాలంటే రూ.3,05,000 మాత్రమే ఖర్చు అవుతోందని, ఏపీ నుంచి వెళ్లే ఒక్కో ప్రయాణికుడి మీద రూ.83,000 అదనపు భారం పడుతుందని,ఇంత భారం మోపటం సబబు కాదన్నారు. పేద ముస్లింలు హజ్ యాత్రకు వెళ్లేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, తగినంత సబ్సిడీని భరించాలని లోకేష్ లేఖ ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని కోరారు.

అటల్ భూజల్ పథకంలో ఏపీని చేర్చండి

కేంద్రానికి ఎంపీ లావు శ్రీకృష్ణ విజ్ఞప్తి

న్యూఢిల్లీ,ఆంధ్రప్రభ:

భూగర్భ జలాలను మెరుగు పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అటల్ భూజల్ పథకంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చేర్చాలని వైఎస్సార్సీపీ పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాలు, పల్నాడు ప్రాంత పరిస్థితులను శ్రీకృష్ణ కేంద్రమంత్రికి వివరించారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు నీటి అవసరం ఎంతో ఉందని, రైతులు సాగునీటి కోసం భూగర్భ జలాలపై ఎక్కువగా ఆధారపడుతున్నారని చెప్పారు. అటల్ భూజల్ యోజనలో ఏపీని చేరిస్తే వారికి ఉపయోగకరంగా ఉంటుందని షెకావత్‌కు వివరించారు. ఆనకట్టు పునరుద్ధరణ, నాగార్జున సాగర్ డ్యామ్ భద్రత, పనితీరు మెరుగుదల వంటి అంశాలను శ్రీకృష్ణ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. డీఆర్‌ఐపీ ఫేజ్2 పరిధిలోని డ్యామ్‌ల జాబితాలో నాగార్జున సాగర్ డ్యామ్ ఉన్నప్పటికీ, డ్యామ్ భద్రత సమీక్ష ప్యానల్ తనిఖీ ఇంకా పెండింగ్‌లోనే ఉందని కేంద్రమంత్రికి చెప్పారు. ప్రాజెక్టుకు ఉన్న ప్రాధాన్యత దృష్టిలో పెట్టుకుని డ్యామ్ భద్రతా సమీక్షను నిపుణుల బృందంతో వీలైనంత త్వరగా నిర్వహించాలని ఆయన కేంద్రమంత్రిని కోరారు. ప్రధాన సాగు ప్రాంతాలైన పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో నీటి సరఫరాకు నాగార్జున సాగర్ డ్యామ్ అవసరం ఎంతో ఉందని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, గజేంద్రసింగ్ షెకావత్‌కు తెలిపారు.

కోవిడ్‌కు ముందున్న రైళ్లన్నీ పట్టాలెక్కాలి

విశాఖపట్నం,ప్రభన్యూస్‌బ్యూరో: కోవిడ్‌కు ముందు దేశంలో నడుస్తున్న రైళ్లు అన్నింటినీ తిరిగి పట్టాలపైకి ఎక్కించాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాజ్యసభ సభ్యులు,వైఎస్ ఆర్ సిపి జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజ యసాయిరెడ్డి కోరారు.ఈ మేరకు ట్విట్టర్ వేదికగా కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. 2022-23 సంవత్సరంలో దేశంలో 2.7 కోట్ల మంది ప్రయాణికులు వెయిటింగ్ లిస్టు టికెట్లు కన్ఫర్మ్ కాకపోవడం వల్ల రైలు ప్రయాణం చేయలేకపోయారని చెప్పారు. అలాగే, ఎక్కువ సాధారణ తరగతి బోగీలతో మరిన్ని రైళ్లు ప్రవేశపెట్టాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. దేశంలో మొత్తంలో ఆత్మహత్యల్లో విద్యార్థుల శాతం పెరుగుతుండటంపై విజయసాయిరెడ్డి ఆందోళనను వ్యక్తం చేశారు. అధికారిక సమాచారం ప్రకారం, 2018 నుండి ప్రతి సంవత్సరం 10,000 మందికి పైగా విద్యార్థులు ఒక కారణం లేదా మరొక కారణంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారని చెప్పారు. 2021లో దేశంలో మొత్తం 164033 ఆత్మహత్య చేసుకొగ 130 89 విద్యార్థులు ఉండటంపై విచారణను వ్యక్తం చేశారు. జూన్-జూలైలో పాఠశాలలు, కళాశాలల్లో కొత్త అకడమిక్ సంవత్సరం ప్రారంభమైనప్పుడు, విద్యార్థుల మనోధైర్యాన్ని పెంపొందించడానికి, వారిని ఒత్తిడి లేకుండా చేయడానికి కార్య క్రమాలు నిర్వహించాల్సిన అవసరం వుందన్నారు. హ్యాపీనెస్ అండ్ వెల్నెస్ వర్క్‌షాప్, మోటివేషనల్ సెషన్లు, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాపు,యోగా క్లాస్లు మొదలైనవి నిర్వహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అల్లర్లు చెలరేగడంతో కర్ఫ్యూ విధించిన మణిపూర్‌లో చిక్కుకుపోయిన మన విద్యార్థులు 163 మందిని ప్రత్యేక విమానాలు,బస్సుల్లో సురక్షితంగా స్వస్థలాలకు తరలించేలా సిఎం జగన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించిందని చెప్పారు.

ఎన్‌ఆర్ఐ వివాహాలకు అండగా నిలవాలి

జాతీయ మహిళా కమిషన్ జాయింట్ సెక్రటరీ అషోలీ చలై

అమరావతి, ఆంధ్రప్రభ: ఎన్‌ఆర్ఐ వివాహాలకు సంబంధించి తలెత్తే సమస్యల పరిష్కారంలో భారత చట్టాలు అండగా నిలవాల్సిన అవసరముందని జాతీయ మహిళా కమిషన్ జాయింట్ సెక్రటరీ ఏ అషోలీ చలై అన్నారు. నాగార్జున యూనివర్శిటీలో 'ఎన్‌ఆర్ఐ వివాహ సంబంధిత సమస్యలు-భా రతీయ మహిళల హక్కులు' అనే అంశంపై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా చలై మాట్లాడుతూ ఎన్‌ఆర్ఐ వివాహాల్లో సమస్యలు తలెత్తి వివాదాలు, కేసులు నడిచే సమయంలో పాస్‌పోర్ట్ స్వాధీనం, అప్పగింత, పిల్లల సంరక్షణ, పిల్లలు, భార్యలను విడిచిపెట్టడంలో పరిష్కారం తదితర అంశాల్లో ఎదురవుతున్న అడ్డంకులు, సవాళ్ళపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రమహిళా కమిషన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ ఎన్‌ఆర్ఐ వివాహాలకు వెళ్లే ముందు తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.

డీఎస్పీల బదిలీలపై ఇంత రచ్చెందుకు?

• మంత్రుల ఫిర్యాదులు.. సీఎం జగన్ అసహనం • బాలినేని అలకతో తెరపైకి • పోలీస్ శాఖలో ఓఎస్..డీల భారం • తెలంగాణ అధికారికి ఐఎస్‌డబ్ల్యూలో బాధ్యతలు

అమరావతి,ఆంధ్రప్రభ: రాష్ట్రవ్యాప్తంగా కొద్దిరోజుల క్రితం జరిగిన డీఎస్పీల మూకుమ్మడి బదిలీల వ్యవహారంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మంత్రులు, ఎమ్మెల్యేల సిఫార్సులు పరిగణనలోకి తీసుకోకుండా ఇష్టారాజ్యంగా బదిలీల ప్రక్రియ నిర్వహించినట్లు స్వయంగా మంత్రులే ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తున్నారు.. ప్రకాశం జిల్లా ఒంగోలులో ఓ డీఎస్పీని తనకు తెలీకుండా నియమించడంతో పాటు ఓ ఇన్‌స్పెక్టర్ బదిలీపై తాను చేసిన సిఫార్సును సైతం పక్కన పెట్టారని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి అసహనం వ్యక్తం చేసిన సంగతి విదితమే. ఈవ్యవహారం ఆయన పార్టీ పదవికి రాజీనామా చేసే వరకు దారి తీసిన సంగతి తెలిసిందే. దీంతో చాలా మంది మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం తమకు కూడా ఇదే రకమైన అవమానాలు ఎదురవుతున్నాయని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చినట్లు సమాచారం. నియోజకవర్గాల్లో పోలీసు అధికారుల బదిలీల్లో తమ జోక్యం లేకుండానే ఇష్టారాజ్యంగా ప్రక్రియ నిర్వహిస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. ఓ పోలీసు అధికారినే మార్చుకోలేకపోతున్నామని పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు అధికార పార్టీ వర్గాల సమాచారం. దీనిపై సీం జగన్ కూడా అసహనం వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. పోలీసుశాఖలో నిబద్ధత.. నిజాయితీ, పాలనానుభవం ఉన్న వారిని బాస్‌లుగా నియమించినా ఈ రకమైన విమర్శలు రావటంపై సీఎం జగన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. రాష్ట్ర డీజీపీగా కేవీవీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీగా పీఎస్ఆర్ ఆంజనేయులు ఇద్దరూ సమర్థులైన సీనియర్ ఐపీఎస్ అధికారులు కావటంతో రాష్ట్రంలో శాంతిభద్రతల పర్యవేక్షణ గాడిలో పడిందని అధికార పార్టీనేతలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నా బదిలీల ప్రక్రియలో స్థానిక నేతల జోక్యాన్ని నియంత్రించారనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. డీజీపీ కేవీవీ రాజేంద్రనాథ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కోర్టు ధిక్కార కేసులు సైతం తగ్గుముఖం పట్టాయనే వాదనలు వినవస్తున్నాయి.. గతంలో కంటే గణనీయంగా కోర్టు కేసులు పరిష్కారం కావటంతో పాటు వివాదారహితుడనే పేరు తెచ్చుకున్నారు. ఇక ఇంటెలిజెన్స్ డీజీపీ పీఎస్ఆర్ ఆంజనేయులుతో పాటు డీజీపీ ముఖ్యమంత్రి, ప్రభుత్వానికి విధేయులుగాఉన్నందున ఇప్పటి వరకు ఎలాంటి ఫిర్యాదు చేయకుండా మంత్రులు, ఎమ్మెల్యేలు గుంభనంగా వ్యవహరించారని చెబుతున్నారు. బాలినేని అలకతో ఒక్కొక్కటిగా బదిలీల వివాదం తెరపైకి వస్తుండటంతో సీఎం జగన్ అసహనం వ్యక్తం చేసినట్లు తెలియవచ్చింది. ఈ వ్యవహారంపై రాష్ట్రపోలీస్ ఇంటెలిజెన్స్ డీజీ పీఎస్ఆర్ ఆంజనేయులు, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని ముఖ్యమంత్రి వివరణ కోరినట్లు వినికిడి. ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి అమర్‌నాథ్ ఓ అధికారి బదిలీకి సంబంధించి స్వయంగా ఇంటెలిజెన్స్ డీజీకి ఫోన్‌చేసి తన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. మొత్తంగా డీఎస్పీల బదిలీల అంశం పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది. డీఎస్పీల బదిలీలతో పాటు పార్టీ వ్యవహారాల్లో కొందరు పోలీసు అధికారులు జోక్యం చేసుకుంటున్నట్లు కూడా ముఖ్యమంత్రికి ఫిర్యాదులు అందుతున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా పోలీసు శాఖలో ఓఎస్‌డీల నియామకం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. డీజీపీ కార్యాలయంలో ఓరిటైర్డు అధికారిని నియమించడంతో పాటు ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్‌లో తెలంగాణకు చెందిన ఓ రిటైర్డు అధికారిని ఓఎస్‌డీగా నియమించినట్లు తెలిసింది. రాష్ట్రంలో కింది స్థాయి పోలీసు అధికారులు పదోన్నతులకు నోచుకోకుండా ఓఎస్‌డీల నియామకం జరుపుతున్నారనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. మొత్తంగా పోలీసు శాఖలో జరుగుతున్న ఈ వ్యవహారాలపై సీఎం జగన్ ఫోకస్ పెట్టినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

నేడు కృష్ణా బోర్డు సమావేశం

• ఎజెండాలో హిందీ భాష అమలు • 22 అంశాలపై చర్చించనున్న బోర్డు • హాజరుకానున్న ఏపీ, తెలంగాణ అధికారులు

అమరావతి, ఆంధ్రప్రభ: హైదరబాద్‌లోని జల సౌధలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ ఎంబీ) ఏపీ, తెలంగాణ జలవనరులశాఖ అధికారులతో కీలక సమావేశం నిర్వహించనుంది. బుధవారం నిర్వహించనున్న 17వ బోర్డు సమావేశం ఎజెండాలో రెండు రాష్ట్రాలు లేవనెత్తుతున్న సమస్యలతో పాటు హిందీ భాష అమలును కూడా బోర్డు చేర్చింది. ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఇకపై రాజ్యభాష హిందీలో ఉండేలా బోర్డు సమావేశంలో తీర్మానం ఆమోదించే అవకాశం ఉంది. మొత్తం 22 అంశాలపై బోర్డు సమావేశంలో చర్చించనున్నారు. ప్రధానంగా 2023-24 సంవత్సరంలో కృష్ణా జలాల పంపిణీతో పాటు గెజిట్ నోటిఫికేషన్ అమలుపై చర్చించనున్నారు. గెజిట్ నోటిఫికేషన్ లో పొందుపర్చిన ప్రాజెక్టులనూ, అనుబంధ కాంపొనెంట్లను బోర్డుకు అప్పగించే విషయంతో పాటు కృష్ణా బోర్డును ఏపీకి తరలించే విషయంతో పాటు బోర్డు నిర్వహణ కోసం రెండు రాష్ట్రాలు కలిపి 2022-23 సంవత్సరానికి చెల్లించాల్సిన రూ 22.32 కోట్ల విడుదలపై చర్చించనున్నారు. అనుమతులు లేకుండా తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, సుంకేశుల, మైనర్ ఇరిగేషన్ ద్వారా పరిమితికి మించి అధిక నీటి వినియోగం, శ్రీశైలం,

సాగర్ లో విద్యుదుత్పత్తి కోసం వినియోగిస్తున్న నీటిని తెలంగాణ కోటా కింద లెక్కించటం తదితర అంశాలపై బోర్డు నుంచి స్పష్టత కోసం ఏపీ అధికారులు పట్టుబట్టే అవకాశం ఉంది. తెలంగాణ అధికారుల కూడా టెలీ మెట్రీ పరికరాల ఏర్పాటు, ఏపీలో అనుమతులు లేకుండా కొన సాగుతున్న ప్రాజెక్టుల నిర్మాణాలపై వివరణ కోసం పట్టుబట్టే అవకాశం ఉంది.

హజ్ యాత్ర అదనపు భారాన్ని

రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది

• ఆందోళన చెందవద్దని ఉపముఖ్యమంత్రి భరోసా • జ్యోతిరాదిత్యను కలిసిన అంజాద్ బాషా • నేడు స్మృతి ఇరానీతో భేటీ

న్యూఢిల్లీ,ఆంధ్రప్రభ:

ఆంధ్రప్రదేశ్ నుంచి హజ్‌కు వెళ్లే యాత్రికుల విమాన టికెట్ అధిక భారాన్ని రాష్ట్రప్రభుత్వమే భరిస్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి ఎన్.బి అంజాద్ బాషా స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన పౌర విమానయాన శాఖ మంత్రి మంగళవారం జ్యోతిరాదిత్య సింధియాను కలిసిన అనంతరం ఆంధ్రప్రదేశ్ భవన్‌లోని గురజాడ కాన్ఫరెన్స్ హాల్‌లో మత పెద్దలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజద్ బాషా మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ హజ్ యాత్రికులు విమాన టికెట్ భారం విషయంలో ఆందోళన చెందవద్దని భరోసానిచ్చారు. ఒక్క రూపాయి కూడా అదనపు భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తేల్చి చెప్పారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రకు వెళ్తే రూ. 3,88,380 ఖర్చవుతోందని సర్క్యులర్ రావడంతో హజ్ యాత్రికుల్లో ఆందోళన నెలకొందని ఆయన తెలిపారు. అదే హైదరాబాద్ నుంచి అయితే రూ. 3,05,000, బెంగళూరు నుంచి అయితే రూ. 3,04,000 ఖర్చవుతుందని వివరించారు. దీంతో తాను కేంద్రమంత్రి జ్యోతిరాదిత్యను కలిసి ఎంబార్కేషన్ టికెట్ ధరల అంశాన్ని, ఎంబార్కేషన్ పాయింట్లను హైదరాబాద్ లేదా బెంగళూరుకు మార్చడంపై చర్చించానని తెలిపారు. ఏపీ యాత్రికులకు హైదరాబాద్, బెంగళూరు నుంచి హజ్‌కు వెళ్లే అవకాశం కల్పించాలని కోరామని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. తమ విజ్ఞప్తిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి స్మృతి ఇరానీని బుధవారం కలిసి ఏపీ హజ్ యాత్రికుల సమస్యలను వివరిస్తానని ఆయన చెప్పారు. హజ్ యాత్రికుల సమస్యను కొందరు రాజకీయం చేస్తున్నారని, హజ్ యాత్రను కూడా రాజకీయ చేయడం దారుణమని అంజద్ బాషా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో రాష్ట్రాల హజ్ కమిటీలు, రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉండదన్న ఆయన.. హజ్ యాత్రకు ఎంత ఖర్చు అవుతుందో కేంద్రంలో ఉండే హజ్ కమిటీ నిర్ణయిస్తుందని వెల్లడించారు.

విశాఖ పోర్టు చైర్మన్‌గా మధేయన్ అంగముత్తు

విశాఖపట్నం,ప్రభన్యూస్: విశాఖపట్నం పోర్టు అథారిటీ నూతన చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి డాక్టర్ మధేయన్ అంగముత్తు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అంగమత్తు 2002 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన అస్సాం మేఘాలయా క్యాడర్ అధికారి. విశాఖపట్నం పోర్టులో ఆయన జాయింట్ సెక్రటరీ స్థాయిలో చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు.మధేయన్ అంగముత్తు తమిళనాడు రాష్ట్రంలోని ధర్మపురి జిల్లాకు చెందిన వారు. 2002 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన ఆయన అస్సాం మేఘాలయా కేడర్ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నుంచి హార్టి కల్చర్ స్పెషలైజేషన్‌లో డాక్టరేట్ చేశారు. లుధియానాలోని పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీలో హార్టికల్చర్ విభాగంలో మాస్టర్స్ డిగ్రీ చేశారు. కోయంబత్తూర్ లోని తమిళనాడు అగ్రికల్చరల్ యూనివర్శిటిలో డిగ్రీ చేశారు. మొదటగా ఆయన అస్సాం రాష్ట్రంలోని జోర్హాట్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పలు కీలక విభాగాల్లో ఆయనకు మంచి అనుభవం ఉంది.



ఐఏఎస్ గా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే మౌలిక వసతుల కల్పన ప్రజాపయోగ కార్యక్రమాలను చురుకుగా నిర్వర్తించారు. గౌహతి మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీకి వైస్ చైర్మన్, సిఈఓగా విధులు నిర్వర్తించారు. గౌహతి బయోటెక్ పార్క్ సీఈఓగా, గౌహతి స్మార్ట్ సిటి లిమిటెడ్ ఎండిగా, అస్సాం అర్బన్ ఇన్ఫ్ర స్టక్చర్ ఇన్వెస్టిమెంట్ ప్రాగ్రామ్ కు ప్రాజెక్టు డైరెక్టర్ గా , అస్సాం ప్రణాళిగా,అభివృద్ధి విభాగం సెక్రటరీగా గౌహతి మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు.అస్సాం ప్రభుత్వంలో కమీషనర్, కార్యదర్శి హోదాలో వెనకబడిన, గిరిజనుల సంక్షేమ విభాగం, సాధారణ పరిపాలనా విభాగం, సెక్రెటేరియట్ పరిపాలనా విభాగం, క్రీడలు, యువజన సంక్షేమ విభాగంలలో బాధ్యతలు నిర్వర్తించారు. ఉత్తర అస్సాం డివిజన్ డివిజనల్ కమీషనర్‌గా తేజ్‌పూర్ లో విధులు నిర్వర్తించారు. భారత ప్రభుత్వం అధ్వర్యంలో వ్యవసాయ, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్ పోర్ట్ డెవలప్ మెంట్ అథారిటీ చైర్మన్ గా వ్యవహించారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, నగరాల్లో రవాణా సౌకర్యం, నీటి నిర్వహణ, పబ్లిక్ పాలసీ మేనేజ్ మెంట్, ఈగవర్నెన్స్ వంటి అనేక అంశాలలో డా. అంగముత్తు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు శిక్షణా కార్యక్రమాలకు హాజరయ్యారు.

పోర్టు అభివృద్ధికి కృషి చేస్తా

దేశంలోనే నెంబర్ వన్ స్థాయి విశాఖ పోర్టును అభివృద్ధి చేందుకు తన వంతు బాధ్యతగా కృషిచేస్తానని నూతన పోర్టు చైర్మన్ మధేయాన్ అంగముత్తు అన్నారు. పోర్టు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆయన ఆయా విభాగాల ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమైయ్యారు. పోర్టులో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి, ఎగుమతి, దిగుమతి, ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగానే పలువరు పోర్టు ఉన్నతాధికారులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

పసుపు, మొక్కజొన్నకు తీవ్రనష్టం

• ప్రభుత్వానికి త్వరలో పంట నష్టం నివేదిక • కృష్ణా జిల్లాలో ప్రత్యేక అధికారి లక్ష్మీషా పర్యటన

అమరావతి,ఆంధ్రప్రభ: అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను ప్రతి నియోజకవర్గంలో పర్యటించి పరిశీలిస్తున్నామని గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, కృష్ణా జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ డాక్టర్ లక్ష్మీ షా తెలిపారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ తో కలిసి వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్న పసుపు, మొక్క జొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోతలు, నూర్పిళ్ళు పూర్తి కాని పసుపు, మొక్కజొన్న పంటలకు ఎక్కువ నష్టం వాటిల్లినట్లు తమ పరిశీలనలో తేలిందన్నారు. పొలాల వద్దనే ఉంటూ క్షేత్రస్థాయిలో వాస్తవాలను గుర్తించి పంట నష్టం అంచనాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. వర్షాలకు ముందుగా నూర్పిళ్లు చేపట్టి నష్టపోయిన పంటకు ఎన్యుమారేషన్ చేసిన తర్వాత నిపుణులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నష్టపోయిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పామర్రు శాసన సభ్యులు కైలే అనీల్ కుమార్ మాట్లాడుతూ పసుపు, మొక్కజొన్న పంటల నష్టంపై అధికారులు అందించే నివేదిక ఆధారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్క రైతుకు ప్రయోజనం కలిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామనీ, త్వరలో పసుపు పంటను ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయ భారతి, ఉద్యానశాఖ ఏడీ జ్యోతి, మార్కెఫెడ్ ఏడీపి.మురళీకిషోర్, తోట్లవల్లూరు ఎంపిడిఓ సువర్ణలత, తహసీల్దారు కట్టా వెంకటశివయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభియోగ నమోదులో

మైక్రో పరిశీలన

ఒక్కరోజే ఐదువేల శక్తి కేంద్రాల్లో నేతల పర్యటనలు

అమరావతి, ఆంధ్రప్రభ: రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిపై బీజేపీ చార్జిషీటు ఉద్యమానికి క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నారు. ప్రభుత్వంపై చార్జిష